క్లుప్తంగా

చలివేంద్రం ప్రారంభం

చిత్తూరు రూరల్: చిత్తూరు నగరంలోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో బుధవారం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు. నగరంలో ఎండల తీవ్రత పెరగడంతో, ప్రజల దాహార్తి తీర్చేందుకు ఆస్పత్రి ఆవరణలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో శ్రీధర్‌రెడ్డి, రమేష్‌బాబు, గోవర్ధన్‌బాబి, సహదేవనాయుడు తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ శోభ



చిత్తూరు రూరల్: చిత్తూరు నగరం రంజాన్‌కు ముస్తాబైంది. నగరంలోని మసీదులన్నీ బుధవారం రాత్రి విద్యుత్ దీపాలంకరణలతో శోభయామానంగా తీర్చిదిద్దారు. కొనుగోలుదారులతో దుకాణాలు కళకళలాడాయి. గిరింపేటలోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనకు ముందస్తు ఏర్పాట్లు చేశారు. గురువారం ఉదయం 8.30 గంటలకు ఈద్గాతోపాటు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నారు.

గర్భిణుల ఆరోగ్యంపై శ్రద్ధ

ఐరాల: గర్భిణుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం పీహెచ్‌సీలో ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కింద గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యాధికారి మాట్లాడుతూ గర్భిణులు క్రమం తప్పకుండా ప్రతి నెలా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

సద్వినియోగం చేసుకోండి

తవణంపల్లె: ఉచిత వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి మోహన్‌వేలు తెలిపారు. మండలంలోని వెంగంపల్లెలో బుధవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. వృద్ధులకు, మహిళలకు, గర్భిణులు, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించి సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో వైద్య బృందం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా

చిత్తూరు రూరల్: చిత్తూరు మండలానికి సంబంధించి నలుగురు వలంటీర్లు బుధవారం రాజీనామా చేశారు. తుమ్మింద సచివాలయ పరిధిలో ఇద్దరు, చింతల గుంట పరిధిలో ఇద్దరు చొప్పున రాజీనామా చేసి ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డికి పత్రాలను అందజేశారు.

వ్యక్తికి తీవ్రగాయాలు

గుడిపాల: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలు తగిలినట్లు ఎస్‌ఐ శ్రీనివాసరావు తెలిపారు. చెన్నై–బెంగళూరు జాతీయ రహదారిలోని గుడిపాల పోలీస్‌స్టేషన్ వద్ద బుధవారం రాత్రి చెన్నై నుంచి– బెంగళూరుకు బయల్దేరిన లారీ ఎస్‌ఆర్‌పురం మండలం ఉప్పరపల్లెకు చెందిన వినోద్(31) రోడ్డు దాటుతుండగా ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతన్ని చీలాపల్లె సీఎంసీకి తరలించారు.

అన్ని వసతులు కల్పించాలి



ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న రవిరాజు

గుడిపాల: రోగులకు అందుబాటులో అన్ని వసతులు కల్పించాలని డీఎంహెచ్‌ఓ రవిరాజు అన్నారు. బొమ్మసముద్రం, గుడిపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు మందులను అందుబాటులో ఉంచాలన్నారు. మందుల కొరత ఉన్నట్లయితే వెంటనే తెలియజేయాలన్నారు. అట్టపెట్టలను బయట ప్రాంతంలో ఉంచాలని ఆస్పత్రి లోపల వేయకూడదన్నారు. ఎప్పటికప్పుడు ప్రతి ఒక్కరికీ వైద్యసేవలు అందేవిధంగా చూడాలన్నారు. వైద్యాధికారులు సంధ్య, చంద్రమహేష్, అనూష ఆయనతో పాటు ఉన్నారు.







గుడిపాల: అవ్వతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రచారంలో భాగంగా ట్రాక్టర్ నడుపుతున్న విజయానందరెడ్డి, చిత్తూరు: ప్రజలతో మమేకమవుతున్న విజయానందరెడ్డి, మేయర్ అముద

కూటమిని నమ్మి మోసపోవద్దు

- సంక్షేమ పాలన ఘనత జగనన్నదే
- ఫ్యాను గుర్తుకు మళ్లీ ఓటేద్దాం
- వైఎస్సార్‌సీపీ చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి



బీసీల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న విజయానందరెడ్డి, చిత్రంలో రావూరి ఈశ్వరరావు

గుడిపాల: కుట్రలు చేసి కూటమి కట్టి చంద్రబాబు మాయమాటలు చెబుతూ ప్రజలను మోసం చేయడానికి మళ్లీ వస్తున్నాడు జాగ్రత్తగా ఉండండి అని చిత్తూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి తెలిపారు. నారగల్లు పంచాయతీలో ఆదివారం సర్పంచ్ మోహన్, ఎంపీటీసీ శామ్యువేల్ అధ్యక్షతన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఆయన మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసినా గుర్తుంచుకునేలా మంచిపని ఒక్కటైనా చేశాడా అని ప్రశ్నించారు. జగనన్న ఐదేళ్ల పాలనలో పాఠశాలలు, సచివాలయాలు, హాస్పిటళ్లు, ఆర్బీకేలతో ఎంతో అభివృద్ధి జరిగిందని వివరించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాయని వివరించారు. ఎన్నికల వేళ టీడీపీ నాయకులు కల్లబొల్లి మాటలతో మోసం చేసేందుకు వస్తున్నారని అలాంటి వారిని నమ్మవద్దన్నారు. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే మరోసారి ఫ్యాను గుర్తుకు ఓటేసి, వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. తాను ప్రతి ఒక్కరికీ 24 గంటలూ అందుబాటులో ఉంటానని ఎక్కడ ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఇప్పటికే నాలుగు దఫాలుగా చిత్తూరు మార్కెట్ రుసుం తాను చెల్లించి, గేటు వసూలు చేయకుండా ఉచితంగా అందిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ రమ్య, ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు జనార్దన్, వైఎస్సార్‌సీపీ నాయకులు ఇమాన్యువేల్, రాజా, అలెక్స్, రజినీకాంత్, మధుసూదన్‌రెడ్డి, మధుసూదన్‌రాయల్, విక్టర్, కారిమేఘన్, శిలంబరసన్, సాయిక్రిష్ణ, గుండుసాయితోపాటు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బడుగు, బలహీనవర్గాలకే 60 శాతం పదవులు

చిత్తూరు కార్పొరేషన్: జగనన్న పాలనలో బడుగు, బలహీనవర్గాలు, మైనారిటీలకు 60 శాతం పదవులు ఇచ్చారని విజయానందరెడ్డి తెలిపారు. బుధవారం చిత్తూరులో ఆ పార్టీ బీసీ నాయకులు రావూరి ఈశ్వర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చి మాట్లాడారు. బీసీ కులాలను 56 కార్పొరేషన్లతో అనుసంధానం చేసి చైర్మన్, డైరెక్టర్ పదవులు జగనన్న ఇచ్చారన్నారు. రాజ్యసభలో బీసీ నాయకులు బీదమస్తాన్‌రావు, మోపిదేవి, కృష్ణయ్యకు రాజమార్గం కల్పించి ఎమ్మెల్సీలుగా అవకాశం ఇచ్చారని గుర్తుచేశారు. జిల్లాలో వన్నియకుల సామాజిక వర్గానికి చెందిన భరత్, సిపాయి సుబ్రమణ్యంకు ఎమ్మెల్సీలుగా అవకాశం కల్పించారన్నారు. టీడీపీలో ఉన్నప్పుడు సిపాయిని పట్టించుకోలేదని, వైఎస్సార్‌సీపీలో వచ్చాక ఆయనకు ఎమ్మెల్సీని చేశారన్నారు. బీసీలను వాడుకుని వదిలేయడం తప్ప వారికి గతంలో ఎప్పుడూ టీడీపీ పదవులు ఇవ్వలేదని విమర్శించారు. కమ్యూనిటీ హాలుకు స్థలం మంజూరు వన్నియ కులస్తులు కలగా ఉండేదన్నారు. కానీ వారికి మన ప్రభుత్వంలో రెండెకరాల స్థలం ప్రభుత్వం ఇచ్చిందన్నారు. తన వంతుగా భవన నిర్మాణానికి రూ.20 లక్షలు ఇచ్చినట్లు గుర్తు చేశారు. చిత్తూరులో వసతులు, వనరులు ఎక్కువని ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు.

లక్ష ఓట్లు మన లక్ష్యం

చిత్తూరు నియోజకవర్గంలో 2 లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారని రావూరి ఈశ్వరరావు అన్నారు. అందులో బీసీ ఓట్లు దాదాపు 90 వేల వరకు ఉన్నాయని, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఓసీ ఓట్లు కలుపుకుంటే లక్షకు పైగా పోల్ అవుతాయని చెప్పారు. వైఎస్సార్‌సీపీకి లక్ష ఓట్లు రావడమే మన లక్ష్యంగా అన్ని సామాజిక వర్గాలు కలిసి పనిచేయాలన్నారు. బడుగు, బలహీనవర్గాలు, మైనారిటీల విలువ పెరగాలంటే జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని వివరించారు. టీడీపీలో ఉన్నప్పుడు ప్రజాసేవ కోసం కోట్లు ఖర్చు పెట్టానన్నారు. కానీ బీసీ అన్న కారణంతో నన్ను ఎదగనివ్వలేదని గుర్తు చేశారు. విజయానందరెడ్డి చేస్తున్న సేవలను కొనియాడారు. జగనన్న బీసీలకు మొదటి నుంచి ప్రాధాన్యతనిస్తూ పదవులు ఇస్తున్నారని వివ. వన్నియకుల కమ్యూనిటీ హాలుకు విజయానందరెడ్డి అందించిన సహకారం మరువలేనిదని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కాశీ నాయకర్ తెలిపారు. తమ వర్గానికి ప్రాధాన్యత నిచ్చి విలువ కల్పించారన్నారు. ఈశ్వర్‌రావు పార్టీలోకి రావడం సంతోషమని డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్, నగర పార్టీ అధ్యక్షుడు జ్ఞానజగదీష్‌లు తెలిపారు. పార్టీ బలంగా ఉందని బీసీలు అందరూ కలిసి మెజార్టీతో ఎన్నికల్లో గెలిపించుకొని మన సత్తా చాటలన్నారు. కార్యక్రమంలో బీసీ నాయకులు దేవరాజులు, ప్రకాష్, మురగయ్య, గోపి, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు సయ్యద్, వెంకటేష్, నవీన్ యాదవ్, సెంథిల్, శ్రీనివాసులు, శశి,గణేష్, శరవణ తదితరులు పాల్గొన్నారు.

గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా

వైఎస్సార్‌సీపీని వచ్చే ఎన్నికల్లో గెలిపిస్తే చిత్తూరు నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసి చూపిస్తానని వైఎస్సార్‌సీపీ చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి తెలిపారు. స్థానిక పెద్ద దళితవాడలో బుధవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మేయర్ అముదతో కలిసి పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ జగనన్న నాయకత్వంలో డివిజన్ వారీగా ఉన్న సమస్యలను దశలవారీగా గెలిచిన వెంటనే పరిష్కరిస్తానని హామీనిచ్చారు. ప్రజలు అవకాశం ఇస్తే మరిన్ని మంచి పనులు చేస్తానన్నారు. టీడీపీ హయాంలో వారి స్వార్థం తప్ప ప్రజా అవసరాలు పట్టించుకోలేదని మేయర్ అముద విమర్శించారు. వారిని మళ్లీ నమ్మి మోసపోవద్దని వివరించారు. కార్యక్రమంలో చుడా చైర్మన్ పురుషోత్తంరెడ్డి, డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, నగర పార్టీ అధ్యక్షులు టిమ్ము, మార్కెట్ కమిటీ చైర్మన్ రాహుల్‌రెడ్డి, నాయకులు రాజా, నవీన్‌యాదవ్, హరిణి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎన్నికల ప్రచారం

గుడిపాల: మండలంలోని వెంగమాంబపురం పంచాయతీలో గురువారం ఉదయం 6గంటలకు చిత్తూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు జనార్దన్ అన్నారు. మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తప్పకహాజరు కావాలన్నారు.

ఇంటి వద్దకే ఫ్యామిలీ డాక్టర్

గుడిపాల: మండలంలోని మరకాలకుప్పం గ్రామంలో బుధవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. వైద్యాధికారి రష్మిత 60 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచితంగా మందులను పంపిణీ చేశారు. గర్భిణులు, బీపీ, మధుమేహ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించి తగు సూచనలు ఇచ్చారు. అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది యమున, రాధ, దేవప్రీత పాల్గొన్నారు.

ఎంహెచ్‌వోగా అనిల్‌కుమార్



చిత్తూరు అర్బన్: చిత్తూరు మునిసిపల్ కార్పొరేషన్ ప్రజారోగ్యశాఖ అధికారి (ఎంహెచ్‌వో)గా డాక్టర్ అనిల్‌కుమార్ నాయక్ నియమితులయ్యారు. గత కొంతకాలంగా ఎంహెచ్‌వో పోస్టు ఇక్కడ ఖాళీగా ఉంది. నగరంలో ప్రజారోగ్యశాఖ అధికారి ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకుని అనిల్‌కుమార్‌ను నియమిస్తూ కలెక్టర్ షణ్మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం కార్పొరేషన్ కార్యాలయంలో అనిల్‌కుమార్ నాయక్ బాధ్యతలు తీసుకున్నారు.

మళ్లీ వైఎస్సార్‌సీపీదే గెలుపు



మీర్జాషంషీద్ ఆలీబేగ్‌ని కలిసిన విజయానందరెడ్డి

చిత్తూరు కార్పొరేషన్: రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ మళ్లీ గెలుస్తుందని రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మీర్జా షంషీర్ ఆలీబేగ్ అన్నారు. బుధవారం చిత్తూరుకు వచ్చిన ఆయన్ను వైఎస్సార్‌సీపీ చిత్తూరు అభ్యర్థి విజయానందరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా వక్ఫ్ బోర్డు వైస్ చైర్మన్ గఫార్‌ఖాన్, కోఆప్షన్ సభ్యుడు అను, అంజుమన్ కమిటీ అబ్దుల్‌గని, న్యాయవాది మొహైద్, నాయకులు తాజ్ గారు, నాసిర్ పాల్గొన్నారు.

అల్లా దయ అందరిపై ఉండాలి



ఐరాల షాదీమహల్లో ఇఫ్తార్ విందులో పాల్గొన్న డాక్టర్ సునీల్‌కుమార్

ఐరాల: పవిత్ర రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్షలు చేపట్టే ముస్లింలపై అల్లా దయ ఉండాలని వైఎస్సార్‌సీపీ పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ అల్లాను ప్రార్థించారు. స్థానిక షాదీ మహల్లో బుధవారం ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆయన హాజరైనారు. ముస్లిం మత పెద్దలు మధ్య కూర్చుని ప్రత్యేక దువా అనంతరం వివిధ రకాల ఫలాలను అందజేసి ఉప వాసాన్ని విరమింప జేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, పార్టీ నేతలు పూజారి మోహన్ రెడ్డి, కో–ఆప్షన్ మెంబర్ హరున్ పాల్గొన్నారు.

సంతోషంగా జరుపుకోండి

పూతలపట్టు: నియోజకవర్గంలోని ముస్లిందరూ సుఖసంతోషాలతో రంజాన్ పండుగ జరుపుకోవాలని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. మనిషిలోని చెడు భావాల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపుతూ మానవాళికి హితాన్ని బోధించే పండుగ రంజాన్‌నని తెలిపారు. నెల రోజుల పాటు నియమ నిష్ఠలతో ఉపవాసం చేసిన ముస్లింలు ఆనందంగా, సంతోషంగా కుటుంబ సభ్యులతో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు

ఐరాల: క్రోధి నామ సంవత్సరాన్ని పురస్కరించుకుని బంగారుపాళెం త్రైత సిద్ధాంత– ప్రబోధ సేవాసమితి రూపొందించిన త్రైత సిద్ధాంత ఉగాది తెలుగు క్యాలెండర్‌ను బుధవారం దివిటివారిపల్లెకు చెందిన నారాయణ నివాసంలో శ్రీ కృష్ణుడి ప్రతిమకు పూజలు చేసి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. త్రైత సిద్ధాంత, ప్రబోధ సేవాసమితి అధ్యక్షుడు ధనుంజయ మాట్లాడుతూ ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన ఈ జ్ఞాన తెలుగు కాలసూచికలో ఎన్నో భగవద్గీత వచనాలను జోడించి ప్రతి ఒక్కరికీ సరళమైన భాషలో అర్థమయ్యే విధంగా రూపొందించామన్నారు. అనంతరం తెలుగు క్యాలెండర్లను, త్రైత సిద్ధాంత గ్రంథాలను గ్రామస్తులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి సభ్యులు నారయణ, కుమారి, చలపతి, ఈశ్వర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పీసీఆర్ ప్రిన్సిపల్‌గా మహేష్



బాధ్యతలు స్వీకరిస్తున్న మహేష్‌కుమార్

చిత్తూరు కలెక్టరేట్: నగరంలోని పీసీఆర్ ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ (పూర్తి అదనపు బాధ్యతలు) గా మహేష్ కుమార్ నియమితులయ్యారు. ఆయన బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎఫ్ఏసీ ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్న జయప్రకాష్‌కు ఉద్యోగోన్నతి లభించడంతో ఆయన చౌడేపల్లెకు బదిలీ అయ్యారు. దీంతో అదే కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్న మహేష్‌కుమార్ ఎఫ్ఏసీ ప్రిన్సిపల్ గా బాధ్యతలు స్వీకరించారు.

జగనన్నను మళ్లీ గెలిపించుకుందాం



ఏఎల్‌పురం పంచాయతీలో ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

గుడిపాల: జగనన్నను మరోసారి ఆశీర్వదించి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జనార్దన్ అన్నారు. ఏఎల్‌పురం పంచాయతీలో గురువారం సాయంత్రం ఎన్నికల ప్రచారాన్ని మండల వైఎస్సార్‌సీపీ నాయకులతో వారు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఇప్పటికే అన్ని గ్రామాల్లోని ప్రజలకు సంక్షేమ పథకాలను వలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే పంపించినట్లు గుర్తుచేశారు. బడుగు, బలహీన వర్గాల కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ప్రజల కోసం తపనపడే నాయకుడే జగన్ అన్నారు. చంద్రబాబునాయుడు అబద్ధాల పుట్ట అని ఆయన్ను ఎవ్వరూ నమ్మడం లేదని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వారికి కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు యుగంధర్, రజినీకాంత్, రాజా, సాయి,శిలంబరసన్, వేణుగోపాల్ రెడ్డి, వెంకటేష్‌రెడ్డి, దినేష్‌లు పాల్గొన్నారు.

సంక్షేమ రాజ్యం జగనన్నతోనే సాధ్యం



నాయనిచెరువు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు

చిత్తూరు రూరల్: సంక్షేమ రాజ్యపాలన మళ్లీ జగనన్నతోనే సాధ్యమని జెడ్పీటీసీ ఎం.ఎస్ బాబునాయుడు అన్నారు. చిత్తూరు మండలంలోని నాయనిచెరువులో బుధవారం మండల నాయకులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఐదేళ్లలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలకు వివరించారు. ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు మేలు చేయాలని నిరంతరం తపించే నాయకుడు ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనన్నారు. చంద్రబాబుకు పేదల కడుపుకొట్టి నాయకుల పంచిపెట్టే రకమన్నారు. గత ప్రభుత్వంలో నీరు–చెట్టు పేరుతో ప్రభుత్వ సొమ్మును అప్పనంగా దోచుకున్నారని గుర్తుచేశారు. జన్మభూమి కమిటీ పేరుతో నాయకులు ఫలాలను పేదలకు దక్కకుండా చేశారన్నారు. ప్రతి పనికీ కాసులు దోచుకున్న ఘనత జన్మభూమి కమిటీదేనన్నారు. అలంటి అవినీతి పాలన వద్దని...జగనన్న పాలనే ముద్దు అని పేద ప్రజలు కోరుకుంటున్నారని చెప్పుకొచ్చారు. మళ్లీ జగనన్న గెలిస్తే వంద శాతం సంక్షేమ ఫలాలను పారదర్శకంగా అందుకోవచ్చని చెప్పారు. ఇందుకు ప్రజలంతా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ త్యాగరాజులు, వైస్ ఎంపీపీ జయరాం, నాయకులు సంపత్, వెంకటేష్, జయపాల్ నాయుడు, శేఖర్, భాస్కర్, రంజన్, భాస్కర్‌నాయుడు, పరందామయ్యనాయుడు, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్



చైర్మన్‌ను సన్మానిస్తున్న సభ్యులు

చిత్తూరు రూరల్: చిత్తూరు నగరం శేషాపీరన్ మసీదులో బుధవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ విందుకు రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మీరాజ్ షామీర్ అలీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అందరితో పాటు విందు చేశారు. ముందుగా సభ్యులు ఆయన్ను ఘనంగా సన్మానించారు.

ముస్లింలు నియమావళిని పాటించండి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ చిన్నయ్య

పూతలపట్టు: నియోజకవర్గంలోని ముస్లింలు ఎన్నికల నియమావళిని పాటించాలని ఆర్డీఓ చిన్నయ్య తెలిపారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి(ఆర్డీఓ) చిన్నయ్య మాట్లాడుతూ గురువారం రంజాన్ పండుగ పర్వదిన సందర్భంగా ముస్లింలు నిర్వహించే ఇఫ్తార్ విందులో రాజకీయ పార్టీకి సంబంధించిన నాయకుల ద్వారా ప్రసంగాలు నిర్వహించడం చట్ట విరుద్ధమని తెలిపారు. పండుగ కార్యక్రమంలో రాజకీయ పరంగా మాట్లాడం, బహుమతులు ప్రదానం చేయడం వంటివి నేరమని తెలియజేశారు. అటువంటి కార్యక్రమాలు నిర్వహించే సిబ్బంది ముందుగానే రిటర్నింగ్ అధికారి నుంచి అనుమతి తీసుకోవాలని సూచించారు. సమావేశానికి హాజరైన ముస్లింలు, ప్రజలు రాజకీయ పార్టీలకు సంబంధించిన సూచికలు, రంగులు వంటివి ప్రదర్శిస్తే వెంటనే వారిపై చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వారిపై కేసులు పెట్టనున్నట్లు తెలిపారు.

సంక్షేమ సారథికి మరోసారి పట్టం కట్టాలి

- పేదల అభ్యున్నతే జగనన్న లక్ష్యం
- ఎంపీ రెడ్డెప్ప, పూతలపట్టు అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్



బండ్లదొడ్డిలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎంపీ రెడ్డెప్ప, డాక్టర్ సునీల్‌కుమార్

బంగారుపాళెం: పేదల అభ్యున్నతే లక్ష్యంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్, చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప అన్నారు. మండలంలోని కొదలమడుగు పంచాయతీ కొదలమడుగు, దళితవాడ, బండ్లదొడ్డి, ఎస్టీ, ఎస్సీ కాలనీ, సామచేనుమిట్ట గ్రామాల్లో బుధవారం వైఎస్సార్‌సీపీ నాయకులతో కలసి వారు ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. సంక్షేమ పాలన కోసం మళ్లీ జగనన్నకు అండగా నిలవాలని కోరారు. 2019లో అధికారం చేపట్టినప్పటి నుంచి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమం, అభివద్దే ధ్యేయంగా పాలన సాగించారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను 99 శాతం న్యాయం చేసిన ఘనత జగనన్నకే దక్కుతుందని పేర్కొన్నారు. నవరత్నాల ద్వారా కులాలకు, మతాలకు, రాజకీయాలకు తావులేకుండా అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్చారన్నారు. గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేసి గ్రామాల ముంగిటకే సౌకర్యాలను తీసుకు వచ్చారన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలతో పాటుగా అగ్రవర్ణాలలోని పేదలు బాగుపడాలన్నా 2024 సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ జగనన్నను సీఎంగా గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నాడు–నేడు పథకం ద్వారా విద్యా వ్యవస్థ రూపురేఖలను మార్చారని చెప్పారు. గ్రామీణ ప్రాంత పేద విద్యార్థుల చదువులకు అండగా నిలిచారన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

బాబు పాలనలో పేదలకు న్యాయం జరిగిందా?

చంద్రబాబు పాలనలో పేదలకు న్యాయం జరిగిందా అని డాక్టర్ సునీల్‌కుమార్, రెడ్డెప్ప ప్రశ్నించారు. నవరత్న పథకాలతో ప్రతి కుటుంబానికీ లబ్ధి చేకూర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిదేనన్నారు. చంద్రబాబు పాలనలో అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందలేదని చెప్పారు. ప్రభుత్వ పథకాలు పసుపు చొక్కా నేతలకు, జన్మభూమి కమిటీ సిఫార్సు చేసిన వారికి మాత్రమే లబ్ధిచేకూరాయని తెలిపారు. చంద్రబాబు 2014 ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రజలు ఇచ్చిన 600 హామీల్లో ఏ ఒక్కటీ సక్రమంగా అమలు చేసిన పాపానపోలేదని చెప్పారు. ఈ ఎన్నికల్లో మళ్లీ ప్రజలను మోసగించడానికి 'బాబు సూపర్ సిక్స్' పథకాలతో వస్తున్నాడని ప్రజలు మోసపోవద్దని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర పాలఏకరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్‌రాజా, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ రామచంద్రారెడ్డి, ఎంపీపీ అమరావతి, స్థానిక సర్పంచ్ గాలేటి మాధవి, ఎంపీటీసీ సభ్యుడు రవీంద్ర, మాజీ సర్పంచ్ రమేష్, సింగిల్ విండో చైర్మన్ దత్తాత్రేయరెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు శరత్‌రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు కిషోర్ కుమార్‌రెడ్డి, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు మహేంద్ర, ప్రభు నాయుడు, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి జయకుమార్, ఎస్సీ, బీసీ సెల్ అధ్యక్షుడు నాగరాజ, మండల యూత్ అధ్యక్షుడు జగదీష్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుబ్రమణ్యం పాల్గొన్నారు.